ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 12 జనవరి, 2025 | పేజీలు : 06

## జాతర పనులు పరిశీలించిన స్పెషల్ గౌరీ శంకర్



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** హన్మకొండ జిల్లా ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానంలో శనివారం జాతర ఏర్పాట్లును మల్లికార్జున స్వామి దేవాలయ స్పెషల్ ఆఫీసర్ గౌరీ శంకర్ పరిశీలించారు. భక్తుల కు ఇబ్బందులు కలుగకుండా చూషేందుకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ఇప్పటి వరకు దేవాలయ ప్రాంగణం లో అన్ని సదుపాయాలు పూర్తి చేశారాని తెలిపారు. కార్యనిర్వానాధికారి అద్దంకి నాగేశ్వరరావు, దేవాలయ సిబ్బంది అద్దంకిరణ్ కుమార్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ చేనేత అభయాస్తం పథకం అమోదం

### వరంగల్ జిల్లా జౌళిశాఖ, చేనేత సహాయ సంచాలకులు రాఘవరావు

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి

చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ చేనేత అభయహస్తం పథకం అమోదించినట్లు వరంగల్ జిల్లా జౌళిశాఖ, చేనేత సహాయ సంచాలకులు రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈపథకం కింద 2024–25 సంవత్సరానికి రూ. 168 కోట్ల విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ పథకాలు జియోట్యాగ్‌నెంబర్ కలిగిన చేనేత, మరమగ్గాల కార్మికులకు, వారి అనుబంధ కార్మికులకు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో మూడు అనుబంధ పథకాలు ఉన్నాయన్నారు.



### తెలంగాణ నేతన్న పొదుపు పథకం :

గతంలో మూడు సంవత్సరాల కాలవ్యవధి ఉన్న ఈ పథకాన్ని ఇప్పుడు రెండు సంవత్సరాలకు కుదించి అమలు చేస్తున్నారు. ఈపథకంలో చేనేత కార్మికులు, మరమగ్గాల అనుబంధ కార్మికులకు వర్తింప చేయడం జరుగుతుందన్నారు. చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు వారి వేతనంలో 8శాతం జమ చేసినట్లయితే ప్రభుత్వం రూ.16శాతం రికవరింగ్‌డిపాజిట్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. మరమగ్గాల కార్మికులు వారి వేతనంలో 8శాతం జమ చేస్తే ప్రభుత్వం 8శాతం వారి రికరింగ్ డిపాజిట్ ఖాతాల్లో జమ చేయడం జరుగు తుందన్నారు. మొత్తం నిధులను రెండు సంవత్సరాలు పూర్తయిన తర్వాత వారిసేవింగ్‌ఖాతాలో వారిసేవింగ్ ఖాతాలోజమచేయడంజరుగుతుందన్నారు.

### తెలంగాణ నేతన్నకు భద్రత పథకం:

ఈ పథకం కింద 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల చేనేత, మరమగ్గాల కార్మికులు మరణించినట్లయితే వారి నామినికి ఎల్ఐసి ద్వారా రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడం జరుగుతుందనానరు. 59 సంవత్సరాలు, ఆపైబడి వయస్సు గల చేనేత, మరమగ్గాల వృత్తిపై ఆధారపడిన కార్మికులకు టెస్కో (టీజీఎస్‌సీఓ) ద్వారా రూ. 5లక్షలు నామినికి ఇవ్వడం జరుగుతుందన్నారు.

### తెలంగాణ నేతన్నకు భరోసా :

నేత కార్మికులకు వేతన ప్రోత్సహకం ఈ పథకం ప్రాథమిక లక్ష్యం, జియోట్యాగ్ అయిన మగ్గాల నుంచి నిర్దిష్ట ఉత్పత్తి పరిమణాల ఆధారంఆ చేనేత కార్మికులకు ఏడాదికి గరిష్టంగా రూ. 18వేలు, అనుబంధ కార్మికులకు రూ. 6వేలు సహాయం అందిస్తారన్నారు.దీంతో కార్మికులకు వేతన మద్దతు లభించడంతో నాణ్యత పెరుగుతుందన్నారు. ఈపథకాలు ఫిబ్రవరి 01 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు.

## సింగు సత్తమ్మ ఆశయాలు ముందుకు తీసుకెళ్ళాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధురాలు సింగు సత్తమ్మ ఆశయాలను వారసులు ముందుకు తీసుకెళ్ళాలని అఖిల భారత స్వాతంత్ర్య సమరయోధుల వారసుల కమిటి సభ్యులు మల్‌రెడ్డి రాజశేఖర్ అన్నారు. శనివారం సత్తమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సింగు నర్సయ్య సారధ్యంలో నిర్వహించిన అనేక పోరాటాల్లో తెరవెనుక ఉండి ఉద్యమాలను ప్రోత్సహిస్తూ విజయవంతం చేయడంలో ఆమె పాత్ర కీలకమైనదన్నారు. పేద ప్రజల కోసం సింగు దంపతుల ఆశయ సాధన కోసం స్వాతంత్ర్య సమరయోధులు, వారసులు, యువత ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగు సత్తమ్మ కుమారులు సింగు శ్రీనివాస్, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సత్తమ్మ కుమారుడు సింగు రమేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు సింగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ వైఖరితో రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

### ఏడాది కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిన మొదటి సర్కార్
### మాజీ స్పీకర్,శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూధనా చారి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/మహాదేవపూర్:** నియంతృత్వ వైఖరితో రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుందని,సంవత్సర కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిన మొదటి ప్రభుత్వని మాజీ శాసనసభాపతి,శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూధనా చారి అన్నారు.శనివారం మండలంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన కాలువ పనులతో తమకు అన్యాయం జరుగుతందని ఆందోళన చేపట్టిన ఎల్కేశ్వరం,సూరారం గ్రామాల భూనిర్వాసితుల సమస్యలను మంథని మాజీ ఎంఎల్‌ఏ పుట్ట మధుతో కలిసి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితులు కోల్పోతున్న భూములను పరిశీలించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అధికారం కల్పించిన వారి పట్ల భిన్నంగా వ్యవహరించడం కాంగ్రేస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని అన్నారు. 1956 నుండి 2014 వరకు దేశంలో రాష్ట్రంలో ఏనాడూ రైతు సుఖపడిన దాఖలాలు లేవని అన్నారు.అన్ని సమస్యలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడమే పరిశ్కారమని గుర్తించిన కేసిఆర్ అంకుఠిత దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వ్యవసాయం దండగ అన్న గత రోజులను మరిపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల ఏర్పాటు,కరెంటు,చెరువులు,కొనుగోలు కేంద్రాలు,రైతు వేదికలు లాంటి అనేక మంచి నిర్ణయాలతో రైతు గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా ఉండేలా స్వర్ణయుగాన్ని ఆవిశ్కరించారని అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం తరువాయి 2లో



## రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా
# సిబ్బంది అప్రమత్తం

### విద్యుత్ శాఖ అధికారి డిఇ భిక్షపతి



**ప్రజాపక్షం/రాయపర్తి:** యాసింగి పంటలలో రైతులకు విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారి వరంగల్ రూరల్ డిఇ భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ఉన్న సబ్ స్టేషన్‌ను ఆయన సం దరిృంచారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్‌లోని తరువాయి 2లో

# ఉద్యోగ బృందంతో సమన్వయంగా పనిచేయాలి

### హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు సమన్వం చేస్తూ సేవలందించాలని హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించారు. ముందుగా సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి, తోటి ఉద్యోగ బృందంతో సమన్వయముగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని, దానిని సరిదిద్దుకొవాలన్నారు. జాతీయ, రాష్ట్రీయ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి, తగిన ఫలితాలు రాబట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు , ఇమునైజేషన్, లెప్రసీ, టీబి మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. వారు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లెప్రసీ కార్యక్రమం, సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి, మిగతా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా ద్వారా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్, బిహేవియరల్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చేయడానికి జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ద్వారా సిబ్బంది సమన్వయ పరచుకొని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రజలు ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా, నష్టపోకుండా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ, ప్రజలలో మంచి సేవ చేస్తున్న, సేవకులుగా గుర్తింపు పొందాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ క్యాడర్ల సిబ్బంది డిహెచ్ రవీంద్రనాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్‌చార్జి డిపిహెచ్‌ఎన్‌ఓ జ్ఞాన సుందరి, ఎస్‌ఓ విజయలక్ష్మి , డిపిఎంవోస్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎండీ యూసఫ్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎస్ఆర్ఆర్ ప్రతినిధి ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ చే అందజేశారు. మండల పార్టీ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, అశ్రఫ్ పాషా, కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ వైఖరితో రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటే నేడు దుర్మార్గపు ఆలోచనలతో గడచిన సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు.ఇటీవల లగచర్లలో జరిగిన ఘటన మరువక ముందే నేడు మహాదేవపూర్ మండల రైతులు పడుతున్న కష్టాలు,ఆక్రమందనలు హైదరాబాద్‌కు వినిపిస్తున్నాయని అన్నారు.నష్టపరిహారం ఇప్పించి కాలువ పనలు నిర్వహిస్తే అభ్యంతరం లేదన్న రైతుల పత్తి చేనులో నుండి కాలువ తవ్వుతూ పోలీసులతో అనిచివేతకు గురి చేయడం పరికాదని అన్నారు.చట్టాలకు తోడు మాతవతా దృక్పథంతో రైతులను ఆదుకోవలే ఇంగిత జ్ఞానం కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.అధికారం కల్పించిన ప్రజలు నియంతృత్వ పోకడలను అంటగడతారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ప్రజాప్రయోజనాలే ముఖ్యంగా పని చేసామని అన్నారు. ఇప్పటికైనా సమస్య తీవ్రతను పరిగణలోకి తీసుకుని పరిశ్కరించాలనిఅనిచివేతే పరిశ్కాంర కాదని అన్నారు.ప్రభుత్వంలో కీలక భద్రమిక పోషిస్తున్న మంత్రి నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తే గైరవం అనిపించుకోదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాలంలో నిర్మాణాత్మకం వైఖరి అవలంభించిందని నేడు రాష్ట్ర ప్రభుత్వం నిర్మూలనాత్మక వైఖరి అవలంభిస్తూ అనిచివేతకు గురి చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస్ రావు, మండల యువజన అధ్యక్షుడు అలీంఖాన్, మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జి గీతాబాయి, మండల అధ్యక్షురాలు స్వప్న, నాయకులు ఆన్కారి ప్రకాష్ , పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు మంత్రి పొంగులేటి రాక

**ప్రజాపక్షం/హనుమకొండ :** నేడు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కలెక్టర్ల కార్యాచరణపై ఆదివారం సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు.

## జిల్లా వైద్య సిబ్బంది పనితీరుపై డిహెచ్ రవీంద్ర నాయక్ ఆగ్రహం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఐఎంఏ హాల్ వరంగల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించారు. ముందుగా సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి, తోటి ఉద్యోగ బృందంతో సమన్వయంగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని, దానిని సరిదిద్దుకొని జాతీయ, రాష్ట్రీయ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి ,తగిన ఫలితాలు రాబట్టాలని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు, ఇమునైజేషన్, లెప్రసీ ,టీబి ,మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి, డి పీ ఎంవోస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి షటిల్,క్యారమ్స్ పోటీలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** సం క్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి షటిల్, క్యారమ్స్ పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ నెల 13న సాయంత్రం మండలంలోని అప్పలావుపేట గ్రా మ సమీపంలోని ఎస్ఆర్ఆర్ టౌన్ షిప్ ఆవరణలో ప్రారంభిం కానున్నాయి. షటిల్ డబుల్స్ పోటీలలో మొదటి స్థానం సాధించిన విజేతలకు 8016, షీల్డ్, ద్వితీయ బహుమతి 5016, షీల్డ్, క్యారమ్స్ డబుల్స్ మొదటి బహుమతి 5016, షీల్డ్, ద్వితీయ బహుమతి 3016, షీల్డ్, షటిల్,క్యారమ్స్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పారితోషికం కలదు.

# ప్రజల కోసం కొట్లాడితే నాపై కేసులా?

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన గ్యారంటీలను అమలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తే తనపై కేసులు పెడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, సి ఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... భారతదేశంలోని ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని కళ్యాణ లక్ష్మి పథకాన్ని మా జీ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారాన్ని లబ్ధిదారులకు ఇస్తానని చెప్పి సంవత్సర కాలం గడిచినప్పటికి బంగారం ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అందజేస్తున్న చెక్కులకు కూడా తులం బంగారాన్ని అందజేయాలని లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, కరీంనగర్ డిసిబి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ విజయ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మణ్ రావు, మాజీ జడ్పిటిసి నవీన్ కుమార్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

లాగ్ బుక్స్ స్టేషనరీని పరిశీలించారు. సబ్ స్టేషన్ పై ఉన్న లోడ్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, దీనికి అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది సబ్ స్టేషన్లలో అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వ హిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సబ్ ఇం జనీర్ ముజాఫర్,ఫోర్ మెన్ బాలయ్య అసిస్టెంట్ లైన్మెన్ లు శ్రీ నివాస్, సునీల్, మారం రాజు, నాగరాజు, ఎండి అన్వర్ పాషా, ద యాకర్, సురేందర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసంతో వివాహిత ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/మరిపేడ:** దంతాలపల్లి:మహబుబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో గ్యామ తండాలో ఏక్ కా డబుల్ పేరుతో శనివారం రూ 1.50 లక్షల సైబర్ నేరగాడి చేతిలో వివాహిత మహిళ మోసపోయింది.ఆన్‌లైన్‌లో వివాహతకు సైబర్ నేరగాడి ఆఫర్ నమ్మి పలు దఫాలుగా నగదు బదిలి చేసింది.ఆన్‌లైన్ మోసంతో వివాహిత మనస్థాపానికి గురై పురుగుల మందు కాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడింది.పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## క్రికెట్ కిట్టు అందించిన న్యాయవాది



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చింత నెక్కొండలో లయన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు, నెక్కొండ మండలం పత్తిపాక తండా కు చెందిన యువ న్యాయవాది లావుడియా తిరుమల్ చౌహాన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు క్రికెట్ నిర్వాహకులకు తాను సొంతంగా కొనుగోలు చేసిన క్రికెట్ కిట్టును లయన్ యూత్ వారికి బహుకరించారు. లయన్ స్టార్ యూత్ సభ్యులు మామిండ్ల రాజు, ధర్మోజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి

**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో మన భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతిని పురస్కరించుకుని కాజీపేట రైల్వే క్వార్టర్స్ కూడలిలో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విచ్చేసి శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడు తూ మన భారతదేశానికి రెండవ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేప ట్టి దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, నిస్వార్ధానికి, నిజాయితీకి, ఆయనే పెట్టిన పేరని, దేశానికి సరిహద్దులలో దేశ రక్షణ కోసం కాపులాగా ఉండే జవాన్ ఎంత ముఖ్యమో ఈ దేశ ప్రజల ఆకలి తీర్చడానికి అహర్నిశలు రైతు ఎండనక వాననక, శ్రమించి అన్నదాతగా నిలబడుతున్నారని అందరికి ఆకలి తీరుస్తున్నాడు కా బట్టి ఈ దేశానికి జవాన్, రైతు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళని జై జవాన్, జై కిసాన్,నినాదంతో జవాన్ల ను రైతులను ప్రోత్సహించారని అన్నారు. తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్: దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షత వహించగా రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు,గుర్రపు సుధాకర్ రావు,రైల్వే జేఏసీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పద్మాక్షి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ స్టేషన్ పరిధిలోగల పద్మాక్షి కాలనీలో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనుమకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె దేవేందర్ రెడ్డి, హనుమకొండ ఎస్‌హెచ్‌ఓ వై సతీష్, కే యూసిఎస్‌హెచ్‌ఓ ఎస్ రవి,సుబేదారి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ సబ్ డివిజన్ లోని సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం

### వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. . ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌తో డేటాను సక్రమంగా పరిశీలించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డిఎస్‌ఓ కిష్టయ్య, గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మండలంలోని బోర్ నరసాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా లక్ష్మి నర్సయ్య దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఎస్‌టి సెల్ మండలాధ్యక్షుడు చాద మల్లయ్య, బోర్ నర్సాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందిరి మోహన్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ గంగినేని శేషగిరి, ఎంపెల్లి వీరస్వామి, కస్ప ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న భరోసా పథకంతో చేనేత కార్మికుల్లో వెలుగు

### కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్

**ప్రజాపక్షం/ కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నేత కార్మికుల స్థితిగతులను అర్థం చేసుకొని నేతన్న భరోసా, నేతన్న పొదుపు, నేతన్న భీమా అనే మూడు పథకాలకు శ్రీకారం చుట్టి 168 కోట్ల నిధులను కేటాయించడందో చేనేత కార్మికులలో కళ్ళల్లో వెలుగులు నిండాయని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్ అన్నారు. ఇందుకు చేనేత కార్మికుల పక్షాన మన సిఎం రేవంత్ రెడ్డి, చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చేనేత జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్యర్ కి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ , రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తవుటం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలతో చేనేత కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా చెల్లించడం జరుగుతుందని, ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, సహాయకునికి 6వేల రూపాయలు ఇంటెన్సివ్ కింద చెల్లించడం జరుగుతుంది. చేనేత సంఘాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు చెల్లించబడడం వలన సంఘాలు మరింత బలోపేతం చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మేనేజర్ సామాల దామోదర్, నామని రమేష్, చేరాల కిషన్, మహేశ్వర్, రాజమౌళి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఏకశిల డిజి స్కూల్‌లో రంగోలి సంబురాలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డీజీ స్కూల్ లో శనివారం రంగోలి ముగ్గుల పోటీలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పిల్లలకు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పిల్లలు వేసిన ముగ్గులు చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సకల జనులకు సంబరాన్ని అందించే పండుగ. ఇది రైతులకు వారి పంట చేతికి వచ్చి, ఆ కుటుంబం అంత ధాన్యపు సిరులతో కళ కళలాడే పండుగ అని, ప్రతీ ఇల్లు ఈ సందర్భంలో పిండి వంటలతో నిండా ముగ్గులతో అలంకరించి ఆనందిస్తారని, హరిదాసులు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గొబ్బెమ్మలు పాటలతో అన్ని ప్రాంతాలు అందరిని సంతోషాలతో నింపుతాయి అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు వేసిన రంగు రంగులతో అలరించిన ముగ్గలను తిలకించి, వారికీ బహుమతులు అందజేసారు. పిల్లలు అందరూ సాంప్రదాయ దుస్తులతో పాఠశాల ప్రాంగణం అంత కళకళలాడే సందడి చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆదివాసీ హక్కుల సాధనకు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/కొత్తగూడ:** ప్రభుత్వాలు మారినా ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని, ఆదివాసీల హక్కుల సధనకై ఉద్యమించాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకనీవనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈనెల 23న ఉదయం హన్మకొండ గిరిజన భవన్‌లో మహాసభ జరుగుతుందని, ఉమ్మడి వరంగల్ జిల్లా తుండుదెబ్బ నాయకులు పార్టీలకు అతీతంగా అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు కుంజ నర్సింగరావు, వాసం రవి,అలెం జంపయ్య, మండల కన్వీనర్ ఈక విజయ్‌కుమార కోకన్వీనర్ వజ్జ రవి, సిద్ధబోయిన లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో వైద్య సేవలు అందించాలి

### రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యం పేదలకు మానవీయ కోణంలో వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్ సూచించారు. శనివారం ఆయన హనుమకొండలోని రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్స్ లను డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో క్యాజువాలిటీ, ఐసీయూ,వార్డులను సందర్శించి సేవలను పరిశీలించడంతో పాటుగా చికిత్స తీసుకుంటున్న వారిని, ,సహాయకులను సేవలు అందుతున్నటువంటి తీరును అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి హాస్పిటల్లో వారు అందిస్తున్నటువంటి సేవలు, వాటికి సంబంధించినటువంటి ఫీజులు, అలాగే డాక్టర్ల వివరాలను హాస్పిటల్లో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ముఖ్యంగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ,ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ పద్ధతులను తప్పకుండా పాటించాలన్నారు.పేషెంట్స్, వారి సహాయకులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అలాగే అందిస్తున్నటువంటి చికిత్స ,పురోగతిని వారి సహాయకులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఏ అప్పయ్య, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, డెమో కె.అశోక్ రెడ్డి, విప్లవ కుమార్ తదతిరులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

### జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కొనియాడారు. శనివారం కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడిన తరగతుల అదికారి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్‌పి సిఇఓ పురుషోత్తం, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస రావు, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు గుంజె హన్మంతు, జిల్లా నాయకులు, అధికారులు, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన ఏకశిలా విద్యార్థులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా నుంచి ఎంపికైన రెండు ప్రాజెక్టులు కూడా ఏకశిలా విద్యాసంస్థలవె కావడం గర్వకారణం అని అన్నారు. తమ ఏకశిలా విద్యార్థినీ విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా సైన్స్, సాంస్కృతిక, క్రీడా రంగాలలో ఆల్‌రౌండ్, అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలియజేశారు. అలాగే తీయ స్థాయికి ఎంపిక అయిన ఇన్స్పైర్ 2024 విజేత కే.జస్సి ఏకశిలా ఈ టెక్నో స్కూల్, పున్నెలులో ఎనిమిదవ తరగతి చదువుతుండగా గైడ్ టీచర్ జి రమేష్ ఆధ్వర్యంలో ఎ గ్లోవ్(చేతి తొడుగు)ఫర్‌ఉమెన్ ప్రొడక్షన్ ప్రాజెక్ట్‌లో ఎంపికయ్యారు.

## విద్యుత్ షాకుకు గురై మూగజీవాలు మృతి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** విద్యుత్ షాకుకు గురై రెండు మూగజీవాలు మృతి చెందాయి. వెంకటాపూర్ మండల కేంద్రంలో కేశవాపూర్ గ్రామంలో పల్లవేని రవి తన వ్యవసాయ నిమిత్తం ఎడ్ల బండిలో వెళ్తుండగా బూచి కుంట దగ్గర్లో శనివారం తన యొక్క 2 ఎడ్లకు విద్యుత్ తీగలు తాకడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించడం జరిగింది. తాను ప్రాణంగా పెంచుకున్న ఎడ్లు మరణించడంతో పల్లవేని రవి తీవ్ర మనస్థాపానికి గురి అయినాడు. సదరు విషయమై అధికారులు స్పందించి అట్టి అమర్చిన తీగలను వెంటనే వేరే వైపుకు మార్చాలని అక్కడున్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** స్పర్శలేని మొద్దు బారినమచ్చలు ఉన్న వారిని మొదటి దశలో గుర్తించినట్లయితే వారికి అంగవైకల్యం రాకుండా కాపడవచ్చునని ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి కవిత అన్నారు.శనివారం ప్రాథమిక అరోగ్యకేంద్రం పరిదిలో గత నెలలో ఇంటింటికి నిర్వహించిన సర్వేలో భగంగా కుష్టు వ్యాదిగ్రస్తుల గుర్తింపు శిభిరంలో డిపిఎంఓ వనాకర్ రెడ్డి,ఆద్వర్యంలో దంతాలపల్లి,నర్సింహులపేట మండలలకు చెందిన 22 మందిని పరిక్షించారు.దానిలో ఇద్దరిని కుష్టు వ్యాదిగ్రస్తులుగా గుర్తించి వా రికి ఉచితంగా బహుళ ఔషధ చికిత్స మందులు పంపిణి చేశారు. సూపర్‌వేజర్ బీమా నాయక్,సుజాత,హెల్త్ అసిస్టెంట్‌మిటకోలసత్యానారయణ,శ్రీనివాస్,ఆశాకర్యకర్తలుపాల్గోన్నారు.



# జాతరలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సంక్రాంతి మరుసటి రోజు మండలంలోని బమ్మెర గ్రామశివా రులో అంగరంగ వైభవంగా జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరలో విద్యుత్తు అంతరాయం కలగకుండా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిల సహకారంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కావడంతో శనివారం విద్యుత్‌శాఖ అధికారులు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేశారు.ఈ కా ర్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ డి పవన్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యానారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, కారుపోతుల శ్రీనివాస్, బత్తిని సురేష్, జలగం నాగభూషణం, రమేష్, వెంకటచారి, యాకయ్య, కొమురయ్య, మాడ రాజు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సునీత రెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** కౌడిపల్లి మాజీ వార్డ్ సభ్యురాలు ఒబాలాషి లక్ష్మి, అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. లక్ష్మి భర్త సత్యానారాయణ గౌడ్, కుటుంబ సభ్యులు ను శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఆత్మ స్థైరంతో ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆమె వెంట మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లం, మాజీ ఉప సర్పంచ్ నరహరి, యువనేత పోల నవీన్ మండల సీనియర్ నాయకుడు సంగప్ప, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, పాల్గొన్నారు.



# అక్షర స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పటణంలోని అక్షర స్కూల్లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలం గాణ సాంసృతి సాంప్రదాయాలను తల పించేలా సాంప్రదాయ వస్త్రలు ధరించి భోగి మంటలు కాల్చి హరిదాస్ వేషం ధరించి అందరిని అలరింపజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ హాజరై విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరె క్టర్ అశోక్ కుమార్, సందీప్, ప్రిన్సిపాల్ రాసి, ఉపాధ్యాయులు సుమిత్ర, స్రవంతి, శాలిని, మౌనిక, శ్రీలత, సరిత, సింధుజ, శాలిని రెడ్డి, శ్రీలత, మహాదేవి . జగదీశ్వ ర్.తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు కాలేకపోయింది

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొందరు బద్నాం చేస్తున్నారు

## రోడ్డు పనులు మొదలు పెట్టేలా అధికారులతో చర్చిస్తున్నాం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నస్కల్ రోడ్డు పనులు జరగడంలేదని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. నార్లాపూర్ తాజా మాజీ సర్పంచ్ అమరాసేనారెడ్డి శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు నిలిపివేశారని ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వంపై బురద వల్లే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరికి బంధువైన కాంట్రాక్టర్ వల్లనే పనులు ఆగిపోయాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పనులు మొదలు పెట్టాలని బిల్లు ఇప్పిస్తానని చెప్పినప్పటికీ పనులు మొదలు పెట్టడం లేదని తెలిపారు. వాస్తవంగా నాలుగు గ్రామాల ప్రజలకు రోడ్డు వలన



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు పనులను కచ్చితంగా చేసే విధంగా అధికారులతో ఎమ్మెల్యే చర్చిస్తున్నారని త్వరలోనే పనులు మొదలు పెట్టేలా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ మండల ఇంచార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నసీరుద్దీన్, వై.వెంకటేశం, బక్కన్న గారి లింగం గౌడ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో మాజీ ఎమ్మెల్యేలు

## ఒకరు అధికార పార్టీ, మరొకరు ప్రతిపక్షం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బతుకమ్మ కుంటలో మార్నింగ్ వాక్‌లో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కలుసుకోవడం ఆసక్తి రేకెత్తించింది. ఒకరు అధికార పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కాగా, మరొకరు ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి. శనివారం ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బతుకమ్మ కుంటలో వాకింగ్ చేసి జిమ్ పరికరాల వద్ద ఆసనాలు చేస్తున్న క్రమంలో డీసీసీ అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కూడా వాకింగ్‌కు వచ్చారు. ఇద్దరు పలకరించుకోవడంతోపాటు జనగామ బతుకమ్మ కుంటలో ఇప్పటి వరకు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేపట్టిన పనులపై అభినందించి మరికొన్ని చేయాలని సూచనలు చేశారు. అనంతరం వారిద్దరు కలిసి వాకింగ్



చేస్తూ పలు అంశాలపై మాట్లాడుకున్నారు. అక్కడే విక్రయించే గటక, రాగిజావ సేవిస్తూ పాతరోజులను గుర్తు చేసుకున్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి అనేక మందికి అంగీలాగు కుట్టించాడని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చలోక్తులు విసరడం అందరినీ నవ్వించింది.

# ఎమ్మార్పీఎస్ మహా సభను జయప్రదం చేయండి..

## ఎమ్మార్పీస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులులక్ష డప్పులు దరువు కళాకారులు రచయితలు నిర్వహించే ఎమ్మార్పీఎస్ మహ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు వడ్లూరి పర్శరాములు కోరారు.శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు,డప్పు కళాకారులతో కలిసి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ వెయ్యి గొంతులులక్ష డప్పుల మహసభకు ముఖ్య అతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు.వారితో పాటు కవులు,రచయితలు,మేధావులు



పాల్గొంటారని అన్నారు.ఈ సభకు మండలం నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని,అంతే కాకుండా ఈ నెల 20న సిద్దిపేట జిల్లా పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పర్శరాములు, రాజు,శంక ర్, లక్ష్మ ణ్, బాలయ్య, మల్లేశం, వివిధగ్రామాల నాయకలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత వెంకటేశ్వరాలయంలో ఘనంగా కుడారై ఉత్సవం

## * 108 గంగాలతో మహా ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ధనుర్మాస ఉత్సవాల్లో సిద్దిపేట పాత వెంకటేశ్వరాలయంలో శనివారం ఘనంగా కుడారై ఉత్సావం నిర్వహించారు. పాత వెంకటేశ్వరాలయంలో మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ మహిళ గోష్టి ఆధ్వర్యంలో 108 గంగాలతో మహా ప్రసాద నైవిద్యంగా సమర్పించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ప్రసాద వితరణ చేశారు.



*** 12న గోదారంగనాయక కల్యాణం**

ఈనెల 12న ఆదివారం గోదారంగనాధుల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ క మిటీ ప్రతినిధులు మాంకాల నవీన్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు రంగనాయక కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున హాజరై గోదారంగనాధుల కల్యాణం తిలకించి భక్తుల స్వామికి కృపకు పాత్రులు కాగలన్నారు.

# టిఫిటిఎఫ్ ఆధ్వర్యంలో... నవోదయ మోడల్ టెస్ట్




**ప్రజాపక్షం/గజ్వేల్:** టిఫిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో శనివారం నవోదయ మోడల్ టెస్ట్ ను జోన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 57 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు హాజరై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీ పరీక్షలు ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు ఆరాధ్య, సంహిత, యుదిష్ఠ, వినయ్, మనస్వినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పాపి రెడ్డి, ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, విద్యాసాగర్, వెంకట్, రాజ నర్సింహా, ఉపాధ్యాయులు వర ప్రసాద్, భాస్కర్, బాలస్వామి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేణుకా మాత ఆలయంలో చోరీ



**ప్రజాపక్షం/కొల్చారం:** మండల కేంద్రంలో శ్రీ రేణుకా మాత ఆలయంలో దొంగలు పడ్డారు. శుక్రవారం రాత్రి ఆలయ మండపంలోకి ప్రవేశించి ఎస్ఎస్ డోర్ ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారం ను ధ్వంసం చేసి హుండీలోని నగదును అమ్మవారి రెండు ముక్కుపుడకలను దోచుకెళ్లారు. ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎస్ డోర్, తలుపు ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి లోనికి వెళ్లిన దొంగలు మండపంలోని హుండీని ఆలయానికి కొద్ది దూరం వరకు తీసుకెళ్లారు. తాళం పగులగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు. కొల్చారం గౌడ సంఘం సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మమ్మద్ గౌస్ చెప్పారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఆలయంలోని అన్ని సీసీ కెమెరాల లైవ్ ఫుటేజీని పరిశీలించగా ఆలయ మండపంలోని సీసీ కెమెరాల్లో దొంగతనం జరిగిన తీరు రికార్డు అయింది. ఒక వ్యక్తి తలుపు పగలగొట్టి హుండీ తీసుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయింది.

# ఇందూర్ కాళాశాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలను ఇంధూర్ కళాశాలలో ముందస్తుగా శనివారం ఆట పాటలతో,ఫుడ్ స్టాల్‌తో,భోగి మంటలతో,ముగ్గుల పోటీలను నిర్వహించి పతంగులను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం వివిధ పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పల్ బెనర్జీ,హెచ్‌వోడి పోచయ్య,శ్రీనివాస్,ఎల్ఎన్ రావు,మ్లేశం,రహీం సుల్తానా,పాండురంగం,సుజిత్,రఘు,హిమబిందు,భాగ్య,త్రివేని,మానసా,యాదగిరి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సంక్షేమానికి 168 కోట్లు నిధులు కేటాయించిన కాంగ్రెస్ సర్కార్

-పిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురి శ్రీనివాస్



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** చేనేతల అభివృద్ధి కోసం తెలంగాణ సర్కార్ అభయహస్తం పథకంలో భాగంగా 168 కోట్లు కేటాయించటంపై సిద్దిపేట జిల్లా కేంద్రంలో పిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు ర్యాలీ నిర్వ హించి గాంధీ చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూ లంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా పిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడురి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికులను పూర్తిగా విస్మరిం చిందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకుండ గాలికివదిలివేసిందన్నారు. చేనేత కార్మికులను చేతి నిండ పనిలేకపోవటంతో జీవనోపాధి కోల్పోవటంతో కుటుంబాన్ని పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడి నట్లు తెలిపారు.కాంగ్రెస్ చేనేత కార్మికులకు తెలంగాణ నేతన్న పొదుపు పథకంలో కార్మికులకు పొదుపును ప్రోత్సహించటంతో పాటు సామాజిక భద్రత కల్పించ టమే ముఖ్య లక్ష్యమన్నారు. ఈపథకంలో చేనేత కార్మికులు 8శాతం పొదుపు చేసుకుంటే ప్రభుత్వం 16శాతం వాటాను మంజూరు చేస్తుందన్నారు. ఈపథ కంలో 38వేల కార్మికులుపైగ లబ్ధిపొందుతారన్నారు. అలాగే పవర్‌లూం వర్కర్స్ సైతం 15వేలకు పైగా లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. తెలంగాణ నేతన్నలకు భద్రత పథకంలో నేతన్న బీమా పథకానిన మంజూరు చేసిందన్నారు. చేనేత,మరమగ్గ కార్మికులకు, అను భంధ కార్మికులు జీవిత బీమాను అందించటమే లక్ష్య మన్నారు. ఈ పథకంలో 18 ఏండ్ల నుండి 59 ఏండ్ల వరకు కార్మికులకు ఎల్ఐసి ద్వారా, 59 ఏండ్లు పైబ డిన వారికి టిజిఎసిఓ ద్వారా అమలు చేస్తుందన్నారు. చేనేత కార్మికులకు వృత్తిలో పనిచేసిన కాలం బీమా కవ రేజీ ఉంటుందన్నారు. చేనేత కార్మికులు మృతిచెందితే కుటుంబ నామినికి 5లక్షలు చెల్లిస్తుందన్నారు. తెలం గాణ నేతన్న భద్రత పథకంలో 9 కోట్లు కేటాయించిం దన్నారు. తెలంగాణ నేతన్నలకు భరోసా కింద చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్ర ఉత్పత్తులను ప్రోత్స హించేందుకు సంవత్సరానికి 18వేలు, అనుబంధ కార్మికులకు 6వేల రూపాయలను అందిస్తుందన్నారు. భరోసా పథకంలో కార్మికులకు బడ్జెట్‌లో 44 కోట్లు కేటాయించిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలి పారు. ఈకార్యక్రమంలో చేనేత కార్మికులు చేనేత సంఘాల ప్రతినిధులు ముదిగొండ శ్రీనివాస్, గుండు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీ కీతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు గంగ జ్యోతి వెలిగించడానికి ఒగ్గు కళాకారులతో కలిసి గంగకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ, ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం దాత వాగ్దాస్ రాధా, మల్లేష్ గౌడ్, అరవింద్, మాజీ సర్పంచ్ కృష్ణ, కోళ్ల నర్సింలు, రాజు గౌడ్, ముకుందం రెడ్డి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్, బాషయ్య తదితరులు ఉన్నారు.

## అదనపు వరకట్నం కోసం భర్త వేధింపులు.. కేసు నమోదు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఓ భర్త తన భార్యను అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడు. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి జంగం వెంకటేశ్ తూప్రాన్ మండలం కోనాయపల్లి గ్రామానికి చెందిన స్వప్నను 14 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వివాహం అనంతరం మూడు నెలలు బాగానే ఉన్నా అప్పటినుంచి మద్యానికి బానిసై తరుచూ భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడన్నారు. గతంలో ఇదే విషయమై పోలీసులు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఎలాంటి మార్పు లేకపోవడంతో వెంకటేశ్ భార్య స్వప్న ఫిర్యాదు మేరకు భర్తతో పాటు అత్తపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## విలేకరి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామాంలో శని వారం రోజున బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి తాజా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మృతునీ కుటుంబాన్ని పరామర్శించారు. నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్టు నర్సా గౌడ్ ఈ మధ్యకా లంలో అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబా నికి మనోధైర్యాన్ని కల్పించి, వారికి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధరామ్ రెడ్డి, మెట్టు స్వామి, భరత్ కుమార్, శంకర్ గౌడ్, ఎల్లా గౌడ్, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శనివారం వారి అంత్యక్రి యలు జరిగాయి. అంత్యక్రియలకు నర్సా పూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హాజరై మృతుల కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్నేహితులు మృతిచెందడం చాలా బాధకరమని, వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీకోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ సర్పంచ్ పిట్ల సుగుణశ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## చిరుత సంచరిస్తుంది... ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/రేగోడ్:** చిరుత సంచి సంచరిస్తుందని ప్రచారాన్ని తీసుకోవద్దని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై పోచయ్య అటవీ శాఖ శంకరంపేట సెక్షన్ రమేష్ శనివారం తిమ్మాపూర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు చిరుత సంచరించిన చెరువు ప్రాంతంలో పర్యటించారు చిరుత ఆనవళ్లు లేవని అయిన ప్పటికి సంచరించడం నిజమే అన్నారు అడవులలో తిరుగుతుందని రోజు 60 కిలోమీటర్లు ప్రయాణిస్తుదని ఎక్కడ ఉంటుందో తెలియదని అన్నారు ప్రజలు పొలం పనులకు వెళ్లేటప్పుడు గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు వీరి వెంట అటవీ శాఖ బీట్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.




## భూ వివాదంలో వ్యక్తిపై హత్యాప్రయత్నం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఓ భూమి వివాదంలో నెల రోజులుగా ఇద్దరి మధ్య జరుగుతున్న మాటల యుద్ధం చివరకు భూమి కొనుగోలు చేసిన వ్యక్తిపైనే దాడిచేసి హత్యాప్రయత్నం చేయబోయిన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన అనుముల మల్లయ్య అనే వ్యక్తి తన 17 గుంటల భూమిని 2021వ సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన కర్నె అశోక్‌కు రూ.9,77,500లకు అమ్మడం జరిగింది. అయితే కర్నె అశోక్ రూ.6లక్షలను అనుముల మల్లయ్యకు ఇచ్చి మిగిలిన డబ్బులు మాత్రం భూమి రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం ఇస్తానని చెప్పడంతో సరేనంటూ అశోక్ అట్టి భూమిని స్వాధీన పరుచుకోవడం జరిగింది. కొంత కాలం తర్వాత కర్నె అశోక్ మల్లయ్యతో తాను కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరగా అందుకు అతను నిరాకరించడంతో అశోక్ అతనికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు. దీనిపై సివిల్ కోర్టులో దావా సైతం వేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో రోజువారి మాదిరిగా పొలానికి వెళ్లిన కర్నె అశోక్ అట్టి భూమిని ట్రాక్టర్‌తో దున్నిస్తుండగా శుక్రవారం సాయంత్రం అనుముల మల్లయ్య అతని కొడుకు అనుముల రాజు, అతని ఇద్దరు తమ్ముళ్లయిన అనుముల నరసయ్య, అనుముల రాములు నలుగురు కలిసి పార, కర్ర, గొడ్డతిలో కర్నె అశోక్‌పై దాడిచేసి తలపై కొట్టి హత్య ప్రయత్నం చేసి గాయపరిచారు. అంతేగాకుండా అడ్డువచ్చిన ట్రాక్టర్ డ్రైవర్ చింత భాస్కర్, కూలి పనికోసం వెళ్లిన దేవరాయ పోచయ్యను కూడా కొట్టి గాయపరుచడం జరిగింది. ఈ సంఘటనపై కర్నె అశో భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.

## గ్రామాలకు వెళుతున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** సంక్రాంతి పండుగ గ్రామాలకు వెళుతున్న ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాలు జరగకుండా ఉండేందుకు నిరంతరం పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారని ఆయన అన్నారు. రాత్రి సమయంలో వీధుల్లో గస్తీని ముమ్మరం చేశామని అన్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీసుల సూచనలు దూర ప్రయాణాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీస్ స్టేషను అధికారులకు తెలిపాలి. ఇటీవల దొంగతనాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.

## తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి




**ప్రజాపక్షం/తరిగొప్పుల:** వాహనదారులు తప్పనిసరిగా నిబం ధనలు పాటించాలని ఎస్ఐ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా గాంధీ విగ్రహం దగ్గర వాహనదారులకు అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, పదేపదే వాహనాలను ఓవర్‌టేక్ చేయొద్దని, తప్పకుండా హెల్మెట్ ధరించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, కనకరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీటీవీ రాజ్‌కుమార్ అరెస్ట్ అక్రమం

మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఆర్టీటీవీ రిపోర్టర్ రాజ్‌కు మార్ అరెస్టు అక్రమమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోషల్ మీడియాలో పలు కథకాలు పెట్టిన ఆర్టీటీవీ రాజ్‌కుమార్‌ను అరెస్టుచేయగా జనగామ జైల్లో ఉన్నారు. శనివారం మాజీ మంత్రి దయాకర్‌రావు జన గామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరిరెడ్డిలు వేరువేరుగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లా డుతూ గత పదేళ్లలో ఎన్నో జరిగాయని ఎందరో ప్రజాప్రతి నిధులపై సోషల్ మీడియాలో అనేక కథనాలు వచ్చాయని, తామెవరినీ కక్షసాధింపుగా చూడలేదని, అరెస్టులు చేయలే దని, రేవంత్‌రెడ్డి మాత్రం అరెస్టులు చేసి కక్షసాధింపుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్‌కుమార్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని సోషల్ మీడియాలో ప్రభుత్వా నికి వ్యతిరేకంగా తను కథనాలు పెట్టాడని అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనేక విషయాలలో విఫలమైందని రైతుబంధు, పెన్షన్‌లు, కళ్యా ణలక్ష్మి, తదితర హామీలు అమలుచేయడం లేదని విమ ర్శించారు. గిరిజన బిడ్డ రాజ్‌కుమార్‌పై పెట్టిన కేసును ఎం టనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న ఎస్ఐ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని మన్‌పహాడ్ చెక్ డ్యాం వద్ద అక్రమంగా ఇసుక లోడ్ చేస్తున్న ట్రాక్టర్‌ను దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆ ట్రాక్టర్ దాదాసాహెబ్ కాలనీకి చెందిన ఎండీ ఖాసింకు చెందింది కాగా అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కాళేశ్వరంలో శ్రీపాద స్మారక వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు స్మారక మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను త్వరలో ప్రారంభించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలిబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతలకు రూ.10,000, రెండవ విజేతలకు రూ.5,000 వేలు బహుమతిగా అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

## క్రికెట్ కిట్టు అందజేసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా కారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ దుగ్యాల రామ్ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని వారు తెలిపారు. క్రీడాకారులకు బిజెపి పార్టీ ఎల్లప్పుడూ వెన్నంటీ ఉంటదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** చేనేత పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకాన్ని అమలుచేస్తున్నందున సీఎం రేవంత్‌రెడ్డికి పద్మశాలి మండల అధ్యక్షుడు మచ్చ నిత్యానందం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలీలకు పెద్దవేస్తుందని, పద్మశాలికి నేతన్న భరోసా, నేతన్న భద్రత, నేతన్న పొదుపు, భీమా వంటి పథకాలను అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా పద్మశాలిల సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోరంతల వీరన్న, అంకం సత్తయ్య, తలకొక్కుల రవీందర్, మచ్చ యాదయ్య, మామిడాల రాజు, బొల్లు యాదయ్య, సత్యం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# దైవదర్శనములో స్థానిక ఎంఎల్ఎ, మాజీ స్పీకర్



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని నైన్పాక గ్రామంలో నాపాక ఏకశిల సర్వతోభద్ర దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి నైన్పాక గ్రామంలో గత రెండు రోజులుగా ఆది ఏకశిలా క్షేత్రం జాతర బ్రహ్మోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతుడగా శనివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో, సిరికొండ మధుసూదనాచారి, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి వస్తు ఆలయ ప్రాంగణంలో జిఎస్ఆర్, సిరికొండ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొ గా జాతరలో బ్రహ్మోత్సవాల సందడి మరింత పండగ వాతావరణంలా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రాజయ్య, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదవాడి సొంతింటి కల : ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/రేగొండ :** పోయే నాలుగేళ్లలో కాంగ్రెస్ పార్టీతోనే పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 23 లక్షల 2 వేల 668 విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఏసిహెచ్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, ఎస్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, ఎంపీడీవో, వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, నాయకులు సాయిని విజయ, పున్నం రవి, మొట్టె కిరణ్, సూరం రం వీరేందర్, పంగ ఐలయ్య, ముడుతనపల్లి శంకరయ్య, జోరు సుదర్శన్, ఏనుగు రవీందర్ రెడ్డి, పోనుగోటి బ్రహ్మం నడిపెల్లి వెంకట్రావు ముల్కనూరి బిక్షపతి కుసుంభ నరహరి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# గూగల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ భూములను నిర్ధారించాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ అమలు చేయనున్న రైతు భరోసా ,ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ కార్డు జారీ ఇందరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబందించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను మున్సిపల్ పట్టణాలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై సంబందిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం ఐసిసి మినీ సమావేశమందిరంలో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు. భూభారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్ర స్థాయి సందర్శన జరిపి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలన్నారు. 21 నుండి 24 తేది వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబందిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి పిడి డిఆర్డీ జ్యోతి , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ జడ్పీ, సీఈఓ జానకి రెడ్డి ,పిడి హౌసింగ్ ఆర్డీఓలు సంబందిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్ వ్యాలీ హైస్కూల్‌లో వైభవంగా సంబురాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో పుల్లూరి రామయ్య పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హైస్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మైనాల సురేష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, ప్రతి రైతు పంట చేతికొచ్చిన క్రమంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ అని తెలియజేశారు. తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మీనం సతీష్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# టి. లింగంపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల లో ని గ్రామ మాజీ సర్పంచ్ బగిలి అనుమప్ప స్మారక వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మాజీ పిఎస్ఎస్ డైరెక్టర్ బగిలి శ్రీనివాస్ శనివారం తెలిపారు ఈ టోర్నమెంట్ లో మొదటి విజేలకు 20 వేల పదకొండు రెండవ విజేలకు పదివేల పదకొండు నగదు బహుమతులు అందజేసినట్లు తెలిపారు ఈ నెల 12వ తేదీ వరకు ఆసక్తిగల వరు వాలీబాల్ క్రిడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు13.14వ తేదీల్లో టి. లింగంపల్లి లో నల్ల పోచమ్మ దేవి కమాన్ పక్కన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కాళేశ్వరం దేవస్థానం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శనివారం హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమీషనర్ శ్రీధర్, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాళేశ్వరం ఆలయ ఈఓ ఎండపల్లి మారుతి, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా ఓడ్డె జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓటన్న జయంతి వేడుకలు శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యు అతిథిగా హాజరై ఒడ్డె ఓటన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సహాయం బి.సి సంక్షేమాధికారి కె. భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అద్యక్షులు వరికుప్పల లింగయ్య, సంఘం నాయకులు పల్లపు అంజయ్య, బిఎం ఎల్ చక్రవర్తి శ్రీనివాస్, జైరాం, అంజనేయులు వివిధ సంఘాల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీగా డాక్టర్ సి.అంజిరెడ్డి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఉమ్మడి మెదక్ ,నిజాంబాద్, అదిలాబాద్ ,కరీంనగర్ నియోజకవర్గ పట్టభ్రదుల ఎమ్మెల్సీగా బీజేపి తరపున డాక్టర్ సి. అంజిరెడ్డిని బిజేపి రాష్ట్ర అద్యక్షులు జి కిషన్ రెడ్డి ప్రకటించారు. సి. అంజిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర, కేంద్ర నాయకత్వం ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందులకు వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపడం జరిగింది. పట్టభద్రులందు ఎన్నికల్లో అందరి మద్దతు ,ఆశీర్వాదం ఉండాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలోన ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పట్టణ నాయకులు పి.ఆనంద్ కుమార్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, హైదరాబాద్‌మెదక్ జాతీయ రహదారి పై వాహనాలు వేగంగా వస్తున్నాయని, ఎన్జీవోస్ కాలనీ ప్రజలు రోడ్డు దాటేందుకు భయపడుతున్నారన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు వెంటనే స్పందించ ఎన్జీవోస్ కాలనీ చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డుపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.